# చీర కట్టు.. అదిరేట్టు

మణికొండ:

గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం కల్చరల్, స్పోర్ట్స్ డే నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి ఆడిపాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్‌టీయూ ఎగ్జామ్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ ఎస్.తారకల్యాణి, అతిథిగా వాలీబాల్ జాతీయ జట్టు మాజీ కెప్టెన్ కె.వెంకటనారాయణ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువుతో పాటు ఆట, పాటలను ఆస్వాదిస్తే ఉల్లాసంగా గడిపే అవకాశం ఉంటుందన్నారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చూపిన వారికి మెడల్స్ అందజేశారు. దాండియా, మ్యూజికల్ నైట్ ఈవెంట్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. కాలేజీ డెవలప్‌మెంట్, పర్యేజింగ్ కమిటీ చైర్‌పర్సన్ డి.సంధ్యశ్రీ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.జయశంకర్.. కళాశాలలోని సౌకర్యాలు, విద్యార్థులు సాధించిన విజయాలను వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న అతిథులు

సాక్షి

# సందడిగా నిర్వాణ-2019







# ఎంజీఐటీలో ఘనంగా నిర్వాణా సాంస్కృతిక వేడుకలు



సాంప్రదాయ దుస్తుల్లో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

నార్సింగి: లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కష్టపడాలని జేఎన్‌టీయూ-హెచ్ పరీక్షల నియంత్రణ అధికారి తారా కళ్యాణి అన్నారు. గండిపేట ఎంజీఐటీలో జరుగుతున్న నిర్వాణా-2019 వేడుకలలో రెండోరోజు జరిగిన క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌరవ అతిథిగా హాజరైన భారత వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్ కె.వెంకటనారాయణ మాట్లాడుతూ.. చదువుతోపాటు ప్రతి విద్యార్థి క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కళాశాల డి అండ్ పీ చైర్‌పర్సన్ సంధ్యాశ్రీ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాలను గుర్తించి వాటిని వెలికి తీయడానికి ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జయశంకర్, నిర్వాణా వైస్ ఛైర్మన్ ప్రొ.రామాంజనేయులు, కన్వీనర్ ప్రొ.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




**కలర్‌ఫుల్ కల్చర్**

మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం కల్చరల్, స్పోర్ట్స్‌డే నిర్వహించారు.

- వివరాలు 6లో ▸

# ఉత్సాహంగా 'ఎంజీఐటీ' కల్చరల్ డే





**మణికొండ:** గండిపేటలోని మహాత్మ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల వార్షికోత్సవంలో భాగంగా రెండోరోజు శుక్రవారం కల్చరల్, స్పోర్ట్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. ఆట పాటలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్‌టీయూ ఎగ్జామ్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ ఎస్.తారాకల్యాణి, వాలీబాల్ మాజీ కెప్టెన్ కె.వెంకటనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. చదువులతో పాటు ఆట, పాటలను ఆస్వాదించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆట, పాటల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరించారు. అనంతరం విద్యార్థులు దాండియా, మ్యూజికల్ నైట్‌తో సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల డెవలప్‌మెంట్, పర్చేజింగ్ కమిటీ చైర్‌పర్సన్ డి. సంధ్యశ్రీ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.జయశంకర్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.